క్లుప్తంగా

పెద్దతూండ్లలో శివకల్యాణం

మల్హర్: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో నేడు(శుక్రవారం) శివ కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఎంపీపీ చింతలపల్లి మల్హల్ రావు, ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేటి నుంచి పరీక్షలు!

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధి అన్నారంలో బ్యారేజీలో సీపేజీ లీకేజీలపైన నిర్మాణ సంస్థ అఫ్కాన్ పార్మస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని పరీక్షలను నేడు(శుక్రవారం) నుంచి జరుపనున్నట్లు తెలిసింది. సీపేజీ లీకేజీలు రావడానికి గల కారణాలపైన లోతుగా అధ్యాయనం చేసి నివృత్తి చేయనున్నట్లు సమాచారం.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

మహాముత్తారం: మండలంలోని నల్లగుంట మీనాజీపేట గ్రామంలో రోడ్ల నిర్మాణం కోసం ఈజీఎస్ నిధుల నుంచి రూ.55 లక్షలు మంజూరైనట్లు జెడ్పీటీసీ లింగమల్ల శారద తెలిపారు. వాటికి సంబంధించిన నిర్మాణ పనులను గురువారం ప్రారంభించి మాట్లాడారు. రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంట ఉమాదేవెందర్‌రెడ్డి, డీఈ శేష గిరిరావు, ఏఈ రమేషబాబు, పంచాయితీ కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

చిట్యాల: మండలంలోని చల్లగరిగ రైజింగ్‌సన్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు గురువారం పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులుగా ఏ.వర్షిత, ఎంఈఓగా ఎస్.వీర, పీఈటీలుగా జితేందర్, అభిరామ్‌లతో పాటు 18 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

'రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు'

మహాముత్తారం: రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవడం కోసమే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ, బీఆర్ఎస్ పార్టీ పొత్తు కుదుర్చుకుందని బీఎస్పీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ అట్టెం రమేష్ ముదిరాజ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగానికి, లౌకికత్వానికి పొంచి ఉన్న పెనుముప్పును దృష్టిలో ఉంచుకొని బహుజన సాధికారిత భవిష్యత్ లక్ష్యంగా మాయావతి బీఆర్ఎస్‌తో పొత్తుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ముందస్తు మహిళా దినోత్సవం

మహదేవపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు ప్రపంచ మహిళా దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, అధ్యాపకులు శ్రీనివాస్, రజిత, ఆగ్రా సూల్తాన, రమేష్, మున్నయ్య, పరుశురాములు, రమేష్, రవీందర్, రాజేందర్, మహేష్, సిబ్బంది కరింబీ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి అర్బన్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇక నుంచి వారంలో రెండు రోజులు ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి మంగళ, గురువారాల్లో జిల్లాలోని భూపాలపల్లి, కాళేశ్వరం, రేగొండ, కాటారం, మొగుళ్లపల్లి పీహెచ్‌సీలలో క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మనోవేదనతో వ్యక్తి ఆత్మహత్య


మధూకర్(ఫైల్)

టేకుమట్ల: భార్య మృతితో మనో వేదనతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఆశిరెడ్డిపల్లిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పేరవేన మధూకర్(50) భార్య సారక్క నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. అప్పటి నుంచి మధూకర్ తీవ్ర మనోవేదనకు గురై ఇబ్బంది పడుతుండే వాడని, గురువారం తీవ్ర మనోవేదనకు గురై ఇంటి వద్ద గల చింత చెట్టుకు ఉరి వుసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కాగా మృతుడి కుమారుడు రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు.

శివ పూజకు వేళాయె..


ఉత్సవ మూర్తులకు ఎదురుకోలు సేవ తీస్తున్న ఆలయ అధికారులు


చంద్రాపూర్‌కు చెందిన శివ భక్తుల నృత్యాలు

- శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి
- నేడు శ్రీశుభానంద–ముక్తీశ్వరుల కల్యాణం

కాళేశ్వరం: ప్రముఖపుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వరముక్తీశ్వరస్వామి ఆలయంలో మహా శివ రాత్రి సందర్భంగా శివ పూజకు సర్వ సిద్ధం చేశారు. దేవస్థాన అధికారులు ఆలయంతో పాటు గోదావరి తీరం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం అంగరంగ వైభవంగా ఆలయంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలతో శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మహదేవపూర్ టస్సర్ కాలనీకి చెందిన దేవాంగ కులస్తులు నేసిన పట్టువస్త్రాలను ఉత్సవ మూర్తులకు ధరించి పూజలు ప్రారంభించారు. కల్యాణ మండపంలో ఉదయం 10గంటలకు మంగళవాయిద్యములతో దీపారాధన, గణపతి పూజ స్వస్తిపుణ్యాహవచనం, రక్షా బంధనము, దీక్షావస్త్రధారణ, ఋత్విగ్వర్ణన మృత్సంగ్రహణము. 11గంటలకు దేవతాహ్వానము నవకలశారాధన, నవగ్రహారాధన, 11గంటలకు మండప దేవతారాధన, వృషభధ్వజ పటా దివాసము పూజలు, సాయంత్రం 4గంటలకు అగ్ని ప్రతిష్ట, రుద్రహవనము. రాత్రి 8గంటలకు ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, ఎదురుకోలు సేవ కార్యక్రమం, 8.30గంటలకు ప్రసిద్ధ కళాకారులచే భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఈఓ మారుతి, ఎంపిటిసి మమత, ధర్మకర్తలు సమ్మయ్య, శ్యాం దేవుడా, రాం రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు కల్యాణంలో పాల్గొననున్న మంత్రి

శుక్రవారం సాయంత్రం 4.35గంటలకు శ్రీశుభానందదేవి–ముక్తీశ్వరస్వామివార్ల కల్యాణ మహోత్సవానికి రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరై పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించనున్నారు

మరాఠీ భక్తుల పూజలు

కాళేశ్వరాలయానికి ప్రతి ఏడాది శివరాత్రి సందర్భంగా మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా కేంద్రానికి చెందిన మరాఠీ భక్తులు తరలివస్తారు. ఈ క్రమంలో భక్తులు శివ త్రిశూలం పట్టుకొని నృత్యాలు చేశారు. వారిని భక్తులంతా ఆసక్తిగా తిలకించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆ త్రిశూలాన్ని వారి మహాదేవ ఆలయంలో ప్రతిష్ఠించనున్నారని వారు తెలిపారు.

జాతరకు పకడ్బందీగా బందోబస్తు


సమావేశంలో పాల్గొన్న పోలీసులు

మహా శివరాత్రి సందర్భంగా కాళేశ్వరంలో పోలీసు బందోబస్తును పకడ్బందీగా చేపడుతున్నట్లు ఓఎస్‌డీ బుజంగరావు, ఏఎస్పీ నరేష్‌కుమార్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్‌లు తెలిపారు. గురువారం సాయంత్రం పోలీసులకు జాతరలో చేట్టాల్సిన విధులను కేటాయించారు. భక్తులతో మర్యాదగా ఉండాలన్నారు. కాగా, జాతర విధుల్లో 400 వరకు పోలీసులు విధుల్లో పాల్గొనున్నారన్నారు. ఓఎస్డీలు ఇద్దరు, డిఎస్పీ ఒక్కరు, సీఐలు ఆరుగురు, ఎస్సైలు 15 మంది, ఏఎస్సైలు, కానిస్టేబుల్లు, హోంగార్డులు విదులు నిర్వర్తించనున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ రాజేశ్వర్‌రావు, ఎస్సై భవానిసేన్ పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మన్‌గా హరీశ్‌రెడ్డి


క్యాంపు నుంచి నేరుగా మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్తున్న బీఆర్ఎస్ కౌన్సిలర్లు

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎన్నిక గురువారం నిర్వహించారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ ఎన్నికకు 16 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు హాజరై 27వ వార్డు కౌన్సిలర్ గండ్ర హరీశ్‌రెడ్డిని వైస్‌చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా భూపాలపల్లి ఆర్డీఓ మంగీలాల్ ఉదయం 11 గంటలకు ఎన్నిక ప్రక్రియ నిర్వహించగా ఆ సమయానికి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో మరో గంట పాటు ఎన్నికను వాయిదా వేసి మధ్యాహ్నం 12 గంటలకు ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు. వైస్ చైర్మన్‌గా గండ్ర హరీశ్‌రెడ్డిని 13వ వార్డు కౌన్సిలర్ మంగళంపల్లి తిరుపతి ప్రతిపాదించగా 14వ వార్డు కౌన్సిలర్ ధార పులమ్మ బలపరిచారు. మిగితా 14 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చేతిని పైకెత్తారు. అనంతరం గండ్ర హరీశ్‌రెడ్డి ఎన్నికల అధికారి వైస్‌చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు.

హాజరుకాని కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు..

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు 30 మంది వార్డు కౌన్సిలర్లు ఉన్నారు. మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎన్నికకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన 14 మంది కౌన్సిలర్లు, చైర్‌పర్సన్ సెగ్గ వెంకటరాణిసిద్ధు, సీపీఐ పార్టీకి చెందిన ఏకైక వార్డు కౌన్సిలర్ హాజరుకాగా, మిగతా కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 మంది, బీజేపీ వార్డు కౌన్సిలర్లు హాజరుకాలేదు.

చివరి సమయంలో ముందుకు వచ్చిన కాంగ్రెస్

గతంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన అప్పటి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు రాజీనామా చేశారు. దీంతో వైస్ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ 10 రోజుల క్రితం వరకు ముందుకు రాలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలోకి తీసుకునే ప్రయత్నం చేశారు. క్యాంపులో ఉండి సెల్‌ఫోన్‌లు అందుబాటులో లేకపోవడం,ఎమ్మెల్యే సత్యనారాయణరావు ప్రత్యేక దృష్టిపెట్టనట్లు కనిపిస్తుంది.

పక్కా వ్యూహంతో..

బీఆర్ఎస్ పార్టీ తిరిగి వైస్ చైర్మన్ పదవిని దక్కించుకోవాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వ్యూహంతో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లతో మూడు సార్లు క్యాంపులు నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందుకు 26 మంది కౌన్సిలర్లు బీఆర్ఎస్‌కు చెందిన వారే ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత 9 మంది కౌన్సిలర్లు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారు. దీంతో గతంలో కాంగ్రెస్ ఇద్దరు కౌన్సిలర్లు ఉండగా చేరికలతో వారి సంఖ్య 11కు చేరింది. వైస్ చైర్మన్ ఎన్నికకు రెండో వంతు మెజారిటీ ఉన్న పార్టీనే పదవిని కైవసం చేసుకునే అవకాశం ఉంటుంది. దీంతో బీఆర్ఎస్‌కు సరిపడ 17 సభ్యులు ఉండటంతో ఉన్న సభ్యులను చేజారి పోకుండా అప్రమత్తంగా ఉంటూ క్యాంపులకు తరలించి పదవిని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది.

ప్రలోభాలకు గురి చేశారు..

బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను కాంగ్రెస్‌లో చేరాలని అనేక ప్రలోభాలకు గురి చేశారని, అయినా పార్టీని వదల కుండా పలువురు కౌన్సిలర్లు ఉన్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ వైస్ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ఎన్నిక అనంతరం వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు అంబేడ్కర్, జయశంకర్ విగ్రహాలకు పూల మాలలు వేశారు. తనకు సహకరించిన ప్రతిఒక్కరికి అందుబాటులో ఉంటానని వైస్ చైర్మన్ హరీష్‌రెడ్డి తెలిపారు.

నిరుపయోగ వస్తువులను వినియోగించాలి


బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

భూపాలపల్లి అర్బన్: నిరుపయోగంగా పడేసిన ప్రతి వస్తువును పునర్ వినియోగించుకోవాలని రాష్ట్ర జాతీయ హరిత దళ రాష్ట్ర ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ విద్యాసాగర్ విద్యార్థులకు సూచించారు. జాతీయ హరిత దళం, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ ఎగ్జిబిషన్‌ను గురువారం జిల్లా కేంద్రంలోని కేజీబీవీలో నిర్వహించారు. జిల్లాలోని 60 పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థులు, గైడ్ టీచర్లు పాల్గొని నిరుపయోగకరమైన వస్తువులను ఉపయోగకరంగా తయారు చేసే విధానాలను చూపించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రాంకుమార్, కోఆర్డినేటర్ విద్యాసాగర్ మాట్లాడారు. పనికిరాని వస్తువులను ఉపయోగించి వినియోగించే వస్తువులను తయారు చేసుకోని పరిసరాలను కాపాడాలని సూచించారు. ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన సీఎస్ఐ గాంధీనగర్, జెడ్పీహెచ్ఎస్ మెట్లపల్లి, ఆదర్శ హైస్కూల్ కాటారం పాఠశాలల విద్యార్థులను అభినందించారు.

ప్రజాసంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు


టేకుమట్ల: లబ్ధిదారులతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

టేకుమట్ల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందని, అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందన్నారు. ఇచ్చిన హామీలన్నీ త్వరలోనే అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, దుబ్యాల ఎంపీటీసీ బిక్కినేని సంపత్‌రావు, ఆర్‌ఐ సంతోష్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని సోమనపల్లి, ఆరెపల్లి, గుమ్మడవెల్లి, రామకిష్టాపూర్(వి) గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంజూరైన సీసీ రోడ్లు, ప్రహరీ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

రేగొండ: మండలంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉమేష్ గౌడ్, ఎంపీటీసీలు మైస సుమలతభిక్షపతి, కేశిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, దమ్మన్నపేట మాజీ సర్పంచ్ నడిపెల్లి శ్రీనివాస్‌రావు, రేగొండ మండల గౌడ సంఘం నాయకులు మాడగాని శంకర్, గండి శంకర్‌లతో పాటు సుమారు 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా వారందరికీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, జిల్లా నాయకులు సంపత్‌రావు, గుటోజు కిష్టయ్య, బండి మహేందర్, పున్నం రవి, మేకల భిక్షపతి, పత్తి ప్రభాకర్, పట్టెం శంకర్, పత్తి తిరుపతి పాల్గొన్నారు.


చిట్యాల: కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్‌లు

చిట్యాల: మండలంలోని అందుకుతండా, వెంచరామి, కైలాపూర్, వరికోల్‌పల్లి, లక్ష్మీపూర్‌తండా, గోపాలపూర్ గ్రామాల మాజీ సర్పంచ్‌లతో పాటు మండలంలోని పలువురు నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సిద్దంకి భాస్కర్, కచ్చు మల్లేష్, చింతల శ్వేత సుమన్, సాంబమూర్తి, జవహర్, దుప్పటి రజిత శ్రీనివాస్, కచ్చు శ్రీనివాస్, నాయకులు గుంటి చేరాలు, గుర్రం నరేందర్, నాగుల సదానందం, బండి శ్రీనివాస్, కచ్చు కొమురయ్య, నాగుల సమ్మయ్య, నందునాయక్, ములుకోజు సమ్మయ్య, గోపు తిరుపతి రెడ్డి, అవాంచ శ్రీనివాస్ ఉన్నారు.

పాఠశాలలో మాక్ పోలింగ్


నమూనా ఎన్నికలో పాల్గొన్న విద్యార్థులు

రేగొండ: మండలంలోని మడతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి పర్యవేక్షణలో విద్యార్థులతో నమునా ఎన్నికలు నిర్వహించారు. ఇందులో భాగంగా అక్షిత, దినేష్, ప్రవీణ, నాగతేజ స్కూల్ లీడర్‌గా పోటీ చేశారు. వీరికి ఎన్నికలు నిర్వహించగా విద్యార్థి నాయకుడిగా అక్షిత తన సమీప ప్రత్యర్థి దినేష్‌పై 9 ఓట్ల తేడాతో విజయం సాధించింది. పోలింగ్ ఆఫీసర్స్‌గా హాసిని, ఇందు, బిష్ బీఎల్ఓగా దివ్యశ్రీ, మరికొందరు విద్యార్థులు పోలింగ్ ఏజెంట్ గాను, కౌంటింగ్ ఏజెంట్‌గా ఉన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయురాలు లక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులకు ఓటు ప్రాముఖ్యతను వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనిత, రాజు, అరవింద, శివప్రసాద్, యాసిన్, రియాజ్, రామ్మోహన్, సంజీవరావు, శ్రీనివాస్, వ్యాయమ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వం భరోసా..


చెక్కు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కాటారం: పేదింటి ఆడబిడ్డల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి భరోసా కల్పించే దిశగా ప్రణాళికతో ముందుకెళ్తుందని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎంపీపీ, ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఆడపిల్ల భారం అనే భావన తల్లిదండ్రుల్లో రాకుండా ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీటీసీలు మహేశ్ రవీందర్‌రావు,బాసాని రవి, జాడి మహేశ్వరీ, నాయకులు కొట్టె శ్రీహరి, కొట్టె ప్రభాకర్, పొట్ల ఎల్లయ్య, నయాబ్ తహసీల్దార్ రామ్మోహన్‌గౌడ్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా


ధర్నా చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు

భూపాలపల్లి అర్బన్: ఎన్‌హెచ్‌ఎం స్కీంలో విధులు నిర్వహిస్తున్న వైద్యారోగ్య సిబ్బందిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు ధర్నా చేపట్టి జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు సరళ, కృష్ణవేణి, ప్రవీణ్, రాజు, ప్రభాకర్, హాసన్, విజయ, శ్యామల, సుజాత, శంకర్‌లు పాల్గొన్నారు.

ముస్తాబైన ఆలయాలు


కొత్తపల్లిగోరిలో ముస్తాబైన సదాశివాలయం

రేగొండ(కొత్తపల్లిగోరి): శివరాత్రి పర్వదినం పురస్కరించుకోని మండల కేంద్రంలోని గడిపల్లి గ్రామంలో శివాలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఈ ఆలయం రాతికట్టడంతో కాకతీయుల కాలంలో నిర్మించారు. ఈ ఆలయానికి సుమారు 150 ఏళ్ల చరిత్ర ఉంది. ప్రతి రోజు భక్తులు ఆలయానికి వచ్చి పూజలు చేస్తారు. భక్తుల కోరిన కోరికలు నేరవేరుతుండటంతో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి ప్రత్యేక పూజలు చేస్తారు.

కొత్తపల్లిగోరిలో..

కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని సదాశివాలయం శివరాత్రికి ముస్తాబైంది. ఆలయాన్ని రంగు రంగుల విద్యుద్దీపాలతో కమిటీ వారు అలంకరించారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో ఉదయం అభిషేకములు, అర్చనలు, ప్రత్యేక పూజలు అలాగే సాయంత్రం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. కల్యాణం అనంతరం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు.

పాఠశాలలకు బీరువాల వితరణ


బీరువాలను అందజేస్తున్న దాతలు

చిట్యాల: మండలంలోని జూకల్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు, అలాగే గ్రంథాలయానికి ఎనమిది బీరువాలను అదే గ్రామానికి చెందిన చెరుకు పద్మ ప్రసాదరావు దంపతులు గురువారం వితరణ చేశారు. ఆరు నుంచి పదోవ తరగతిల్లో గత పరీక్షల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులు రూ.12వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జంబుల తిరుపతి, మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్, హనుమాన్ సేవా సమితి సభ్యులు సాయిరెడ్డి , ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, కృష్ణ, ఉపాధ్యాయులు రాధిక, సమ్మయ్య, మమత, ఉమాదేవి, గిరిజ, వాసవి, సునీత, యోగనందచారి, సాంబరాజు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది కలగొద్దు


11 కేవీ ఫీడర్‌ను పరిశీలిస్తున్న వరుణ్‌రెడ్డి

రేగొండ: విద్యుత్ సరఫరాలో ఎక్కువగా అంతరాయాలను కలిగించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఇందులో భాగంగా చెన్నాపూర్ గ్రామంలోని 11 కేవీ ఫీడర్‌లో నిరంతర విద్యుత్ కోసం చేసినటువంటి మరమ్మతులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్సూర్ నాయక్, డివిజనల్ ఇంజనీర్ నాగరాజు, ఏఈ కనకయ్య, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన


రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

రేగొండ: మండలంలోని రామన్నగూడెం తండా పాఠశాలలో పియం పోషణ సోషల్ ఆడిట్ టీం సెస్ అధికారి వేమూరి మల్లారెడ్డి పర్యవేక్షణలో గురువారం సందర్శించారు. మధ్యాహ్న భోజనం రికార్డులను తనిఖీ చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, అన్ని రికార్డులు సక్రమంగా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సతీష్‌రెడ్డి, పర్యవేక్షణ అధికారులు తిరుపతి, శ్రీనివాస్, మధ్యాహ్న భోజన వర్కర్ రజిత పాల్గొన్నారు.